Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 210 | Saturday : 26.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :210 | శనివారం 26 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4



## ఓబీసీల చరిత్రను ఆర్‌ఎస్‌ఎస్ చెరిపేసింది

- కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ
- ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు
- దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారు
- 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

# అందరిలో చైతన్యం నింపేలా...




- కొన్ని కుటుంబాలను దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో వెల్లడించిన సీఎం
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత
- ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలి
- ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు...శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం - మిగతా3లో



## బీసీ సమాజాన్ని రేవంత్ అవమానించారు

- కన్వర్టెడ్ బీసీ అనే కొత్త పదాన్ని రేవంత్‌రెడ్డి తీసుకొచ్చారు
- రాష్ట్ర భాజపా కమిటీలో 20 పోస్టులే ఉన్నాయి
- కాంగ్రెస్ కుటుంబ పార్టీ అయినందున జంబో కమిటీ ఉంటుంది
- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు

## ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది



- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్
- యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలి
- యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించుకోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరం

## ఆరు నూరైనా.. మూడేళ్లలో అమరావతి పూర్తి



- మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు నిర్మించి వసతులు కల్పిస్తాం
- గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది
- ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది
- మీడియాతో మంత్రి నారాయణ

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?

- ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై వైఎస్ షర్మిల విమర్శలు
- చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్.
- ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు
- ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట.



### రేవంత్ అరాచకాల నుంచి తెలంగాణను రక్షించేది

# కేసీఆర్ ఒక్కరే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ గారు పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారమైంది
- ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో
- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారు
- రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశారు.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కామారెడ్డి**

బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ గారు పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారమైందని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేటలో నిర్వహించిన ఆత్మగౌరవ గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఆధారంగా - మిగతా3లో



## భారత్‌లో తొలి హైడ్రోజన్ కోచ్ పరీక్ష విజయవంతం

- హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ఈ రైళ్లు.. కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.
- పర్యావరణానికి హానికరం కాని, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు భారత్ అడుగులు వేస్తోంది
- ఇది భారతీయ రైల్వేస్ మరింత టెక్నాలజీ పరంగా అభివృద్ధి చేయడంతో ముందడుగు పడింది

## కాంగ్రెస్‌ది పనికి రాని సర్వే..

# రేవంత్‌వి పిల్లి మొగ్గలు

- 'దేశానికి అత్యధిక కాలం పని చేసిన రెండో ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు
- బీసీలను కాంగ్రెస్ మభ్య పెడుతోంది
- 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం అమలు చేయడంలో ఫెయిల్ అయ్యింది.
- కాంగ్రెస్ ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్లలో పది శాతం ముస్లింలకు ఇవ్వడం వల్ల నిజమైన బీసీలకు నష్టం జరుగుతుంది




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

తెలంగాణలో కాంగ్రెస్ పనికిరాని సర్వే చేసిందని ఆరోపించారు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి. 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ జనగణన చేయలేదు. బీసీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది అంటూ ఘాటు విమర్శలు చేశారు. బీసీని ప్రధానిని చేసిన ఘటన బీజేపీది అంటూ చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 'దేశానికి అత్యధిక కాలం పని చేసిన రెండో ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. బీసీలను కాంగ్రెస్ మభ్య పెడుతోంది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం అమలు చేయడంలో ఫెయిల్ అయ్యింది. బీసీల్లో ముస్లింలను కలపడం వల్ల బీసీ వర్గాలకి అన్యాయం జరుగుతోంది. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ సీట్లలో - మిగతా3లో


## మూడురెట్లు నింగిలోకి శాటిలైట్లు..

## త్వరలో నాసా ఉపగ్రహాన్ని ప్రయోగిస్తాం

- ప్రస్తుతం భారత్‌కు చెందిన శాటిలైట్లు ప్రస్తుతం 55 ఉన్నాయి
- 2040 నాటికి భారత్ స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాల పరంగా ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా ఉంటుంది
- భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తుంది
- ఇస్రో చైర్మన్ వీ నారాయణన్



# లోకమాతకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 25:** జగజ్జనని లోకమాత అయిన బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితులు ఆధ్వ ర్యంలో అమ్మవారిని అభిషేకించి అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అభిషేకాలు చేశారు. రాహుకాల అభిషేకం దంపతుల సమక్షంలో చేయడం వల్ల వారి కుటుం బాలతో పాటు లోకం సుభిక్షంగా ఉంటుందని వేద పండితులు అంటున్నారు అనంతరం పాత కళ్యాణ కట్ట వద్ద ఏర్పాటుచేసిన ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ అర్చక అధికార సిబ్బంది సేవలు అందించారు.

# మండలానికి విరివిగా గోకులం షెడ్లు మంజూరు

## చల్లా బాబు రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్న పాడి రైతులు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 25:** చౌడేపల్లిమండలానికి విరివిగా గోకులం షెడ్లను మంజూరు చేయించారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిచల్లా రామచంద్రారెడ్డి చౌడేపల్లి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిల ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలానికి 100 గోకులంషెడ్లను మంజూరు చేయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో సంప్రదింపులుజరిపి మండలంలో పాడి రైతులను ఆదుకునే నిమిత్తం ఎంత మొత్తంలో మొదటిసారిగా 100 గోకులం షెడ్లు మంజూరు అయినట్లు తెలిసింది.ఈ మేరకు రూ 2.25 కోట్లు నిర్మాణానికి మంజూరు కాబడింది దీంతో మండలంలోని పార్టీ రైతులు చల్లా రామ చంద్రారెడ్డి గువ్వల రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ

# వైకాపా కార్యకర్తలు నిరసన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 25:** చిత్తూరుజిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లిమండలం వైయస్సార్ విగ్రహం వద్ద చౌడేపల్లి మండలాధ్యక్షులు నాగభూషణరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌడేపల్లి మండలం గ్రామం చుట్టుపక్కల వైకాపా నాయకులు కార్యకర్తలు అందరూ హాజరైనారు. మొదటగా మాజీముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు. కార్యకమంలో మండల అధ్యక్షులు జి నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ మద్యం కుంభకోణం జరిగే అవకాశంలేదు గతంలో ఉన్న మద్యం షాపుల కంటే తక్కువగా మద్యం షాపులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక అక్రమ కేసులకు పాల్పడుతున్నదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వానికి 13 నెలల పాలనలోనే ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉందని ఆయన వివరించారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ప్రజలకు సూపర్ చీట్ చేసిన కూటమి ప్రభుత్వం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సన్నిహితంగా ఉంటున్న ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమంగా కేసులు బనాయించారని, గతంలో ఎన్నడూ ఈ విధంగా ఉండేటివి కాదని కొత్త కొత్తగా కొత్త రాజకీయాలు చేస్తూ అందరికీ నేర్పిస్తున్నారని మనం అందరంచూస్తున్నా మని ఇలానే జరిగితే ప్రజాస్వామ్యాన్ని కూని చేసినట్టు అవుతుందని కక్షపూరిత మైన రాజకీయాలుచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు దగ్గరలోనే బుద్ధి చెబుతారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైకాపారాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు మాజీఎంపీపీలు రుక్మిణి నమ్మ అంజిబాబు బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ చిత్తూరు రాజంపేటపార్లమెంటరీ నియోజ కవర్గ యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మండల ఉపాధ్యక్షులు నరసింహయాదవ్ సుధాకర్ రెడ్డి వైకాపా నాయకులు హరీష్ రాయల్ పవన్ శ్రీరాములు వెంగలపల్లి శేఖర కాటిపేరి శీను రంగా,చౌడేపల్లి మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీఎల్ సహకారంతో సంత వేలురూ

# ఉన్నత పాఠశాలలో గ్రానైట్ లేయింగ్ పనులు



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 25:** వరదయ్యపాలెం మండలం సంత వేలూరు సిసిఎల్ ప్రోడక్ట్ ఇండియా లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో సిఎస్ఆర్ ఫౌండ్‌తో సంతవేలురూ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల వరదయ్యపాలెం మండలంనందు 4 తరగతి గదులు వారం దానందు గ్రానైట్ లేయింగ్ పనులను ప్రారంభించడమైనది. లియింగ్ పనులు నిమిత్తము సిసిఎల్ కంపెనీ వారు సిఎస్ ఆర్ ఫౌండ్ నుండి 1.52,000 రూపాయలు. విడుదల చేశారు. పాఠశాల జరుగుతున్న పనులను పరిరక్షించడానికి సిసిఎల్ ఫౌండేషన్ ఇండియా లిమిటెడ్ కొవ్వా కొల్లి కంపెనీ సీనియర్ మేనేజర్ పబ్లిక్ రిలే షన్‌ది కృష్ణ కిషోర్ కంపెనీ పాయింట్ ఎం సర్వేశ్వరరావు పాఠశాలను సందర్శించారు. బాబు రెడ్డి సుధాకర్ ఎస్ఎంసి (పాఠశాల యజమాన్య కమిటీ)చైర్ పర్సన్ వారితో పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదుపరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్

## కాన్సుల్ జనరల్ సమక్షంలో 'ఆక్స్ ఎయిర్' పరిశ్రమతో ఎంఓయు






**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 25:** ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకి, తమ అధికారుల బృందంతో కలిసి శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్. శివ శంకర్ వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలపై సమగ్ర ప్రదర్శన ఇచ్చారు. వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, సామాజిక మౌళిక సదుపాయాలు, శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు వలన ఒనగూరే నిర్దిష్ట ప్రయోజనాలను వివరించారు. కాన్సుల్ జనరల్‌తో చర్చల సందర్భంగా పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, 31దేశాలకు చెందిన 240కి పైగా పరిశ్రమలుఇక్కడ స్థాపించాయన్నారు. విభిన్న రంగాలలో పెట్టుబడి అవకాశాల కోసం అన్వేషిస్తున్న కంపెనీలకు శ్రీసిటీ అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందన్న ఆయన, శ్రీసిటీలోని వెంచర్ ఆటోమోటివ్ ఇండి యా పరిశ్రమ (ఆస్ట్రేలియా ఉమ్మడి భాగస్వామ్య కంపెనీ) ఉనికి ఇందుకు రుజువుగా పేర్కొన్నారు. ప్రపంచ శ్రేణి మెట్రో రైళ్లను తయారు చేసే శ్రీసిటీలోని ఆల్‌స్టామ్ కంపెనీ, మొట్టమొదటి పూర్తి స్థాయి ఆటోమేటెడ్ మెట్రో రైళ్లను సిడ్నీ మెట్రోకు సరఫరా చేయడం. భారతదేశం- ఆస్ట్రేలియా పారి శ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ఈ సందర్శన ఆస్ట్రేలియాకు చెందిన మరిన్ని పెట్టుబడులు శ్రీసిటీకి రావడాని కి మార్గం సుగమం చేస్తుందని డాక్టర్ సన్నా రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీసిటీ వ్యాపారానుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, భారతదేశంలో తాను పర్యటించిన అత్యుత్తమ వ్యాపార కేంద్రాల్లో శ్రీసిటీ ఒకటిగా ప్రశంసించారు. ప్రపంచ తయారీ అవసరాలకు ధీటుగా ఉత్తమ ప్రణాళిక, ఆవిష్కరణ, వ్యాపార అవకాశాలు కలిగిన పారిశ్రామిక కేంద్రం శ్రీసిటీగా ట్రేడ్ %డ% ఇన్వె స్ట్మెంట్ కమీషనర్ నాథన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇంకా ఈ పర్యటనలో భాగంగా కాన్సుల్ జనరల్ శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు వెంచర్ పరిశ్ర మను సందర్శించి ఉత్పత్తుల తీరును పరిశీలించారు. శ్రీసిటీ కీలక భూమికగా ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడా నికి ఈ సందర్శన ప్రభావితం చేస్తుంది. ఆక్సఎయిర్ పరిశ్రమతో ఎంఓయు. .ఈ పర్యటనలో కీలకాం శంగా, కాన్సుల్ జనరల్ సమక్షంలో శ్రీసిటీలో పరిశ్రమ ఏర్పాటుకు ఆస్ట్రేలియాకు చెందిన ఇంజ నీరింగ్ సంస్థ ఆక్స్ ఎయిర్ ప్రెజర్ వెసెల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీసిటీ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. పారిశ్రా మిక అవసరాలకు ఉపయోగపడే వివిధ గ్యాస్‌లను నిల్వచేసే అధిక పీడన ట్యాంకులను ఈ కంపెనీ తయారు చేస్తుంది.

## ఎమ్మెల్యే చొరవతో

# గురుకుల పాఠశాల రోడ్డు బాగు చేయండి.



**పలమనేరు,చిత్తూరు ఎక్స్,జూలై 25:** పలమనేరు సమీపంలో గల దండు మిట్ట వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారిని స్థానికశాసనసభ్యులు ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి చొరవతోనైన బాగు చేయాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ పలమనేరుడివిజన్ కార్యదర్శి మణి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. అందులో భాగంగా శుక్రవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు గురించి ప్రిన్సిపాల్ ప్రశాంతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొంతమందిపిల్లలు తల్లిదండ్రులును సౌకర్యాలు గురించి అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు.ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం మాట్లాడుతూ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రశాంతి ఆధ్వర్యంలో పిల్లలకుమంచి నాణ్యమైన వసతులు కల్పిస్తున్నారని పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవడం జరిగింది అన్నారు. సౌకర్యాలతో పాటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యోగకార్యక్రమాన్నిప్రిన్సిపల్ నిత్యం పిల్లలచేత చేయించడంజరుగుతు న్నదని, దాంతోపాటు విద్యార్థునుల ఆత్మరక్షణ కోసం వ్యక్తిగత భద్రత కోసం కరాటే నేర్పించాలనే సంకల్పముతో ఉన్నారని అందుకు ఎవరైనా ఉచితంగాకరాటే నేర్పించడానికి మహిళా కరాటే నైపుణ్యత కలిగినవారు ముందుకు రావాలని కోరడం మంచి శుభ పరిణామం అన్నారు. అదే విధంగా ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించి రోడ్డువేయడం మరిచిపోయారని, ఆ రోడ్డు నందు కంకర తేలిపోవడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు రోడ్డు నందు నడవాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. రోడ్డు భయంకరమైన కంకర్ తేలడంతో పాటు, రోడ్డు చుట్టుపక్కల విపరీతమైన ముళ్లపొదలు రోడ్డులోకి అలుముకున్నా యని దట్టమైన ముళ్ళపొదలను చూసి బాలికలు భయపడుతున్నారని తెలిపారు.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మంచి మనసుతో స్పందించి తారు రోడ్డు నిర్మించి బాలికలకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, అనసూయ, నారాయణ శెట్టి, ఆనంద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించిన

## బిజెపి జనసేన నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 25:** జనసేన బిజెపి నాయకులు మండల ఉపతహసిల్దార్ని కలిసి వెదురుకుప్పం మండల మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చవలసిందిగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సంప్రదించడమైనది, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోడి రెడ్డి అశోక్ రెడ్డి జనసేన అసెంబ్లీ భూత్ కన్వీనర్ యతీష్ రెడ్డి జనసేన మండల ఉప అధ్యక్షులు జనసేన నాయకులు చందు చిరంజీవి మునిరత్నం అనిల్ శేఖర్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కామసాని ఛెంగా రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాములు శేషాద్రి కుమార్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తగిరు గోపి బిజెపి మండల దళిత మోర్చా అధ్యక్షులు ప్రకాష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వీధిలైట్లు రిపేరు చేయించిన

## స్థానిక సర్పంచ్

## బండి శశి ఆనంద రెడ్డి

**వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 25:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయితీలో స్థానిక సర్పంచ్ బండిశశి ఆనందరెడ్డి, ఆధ్వర్యంలో వీధిలైట్లు రిపేరు చేయడం జరిగినది స్థానిక పంచాయతీ సెక్రెటరీ ధనుంజయ పర్యవేక్షించడం జరిగినది.

## భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా కమిటీ సభ్యులకు

# శుభాకాంక్షలు తెలియజేసిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 25:** శ్రీకాళహస్తి భారతీయ జనతాపార్టీ తిరుపతి జిల్లానూతన కార్యవర్గంలో బాధ్యతలు స్వీకరించిన శ్రీకాళహస్తి అసెంబ్లీకి చెందిన ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, అధికారప్రతినిధి కొండేటి గోపాల్, కార్యదర్శి మునీశ్వరి,కార్యవర్గ సభ్యులు లింగా బత్తిన గోపాల్, యతీందర్‌రెడ్డి, రమణా రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన గరికపాటి రమేష్ బాబు శుభాకాంక్షలు, సన్మానం చేశారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు పార్టీ అభివృద్ధికి, ఎన్డీఏ కూటమి రాష్ట్ర మరి కేంద్ర ప్రభుత్వాలు యొక్క సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేర వేస్తూ నిరంతరం పనిచేయాలని తెలియజేశారు. జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్ మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్రఅధ్యక్షులు మాధవ్, సంఘటన మంత్రి మధుకర్ జికి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు సహకారం అందించిన జిల్లా పదా ధికారులు అధికారులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ జెండా, ఎన్డీఏ కూటమి అజెండాని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు కల్పిస్తున్న సంక్షే మ పథకాలని, ప్రజలకు నిత్యం తెలియజేస్తూ పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, భగీర్తి వెంకటేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, సీనియర్ సభ్యులు ధర్మ యాదవ్, కునాటి నాగరాజు, కుమార్ నాయుడు, తాని కొండల భరత నాయుడు, యుగంధర్,ముని రాజా, సుధాకర్, తోట విజయ్, సజ్జా హరీష్, సిద్దు రాయల్, సత్య, శివ, పవన్, తులసి, బిందు రాయల్, చెంచు రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధిపనులను పరిశీలించిన కడపిడి వికాస్ మరమ్మత్




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 25:** కుప్పం మండలం మల్లానూరులో కడా పీడీ వికాస్ మర్మత్‌తో కలిసి వివిధ అభివృద్ధి పనులకు స్థల పరిశీల చేసి, ప్రభుత్వ హాస్పిటల్‌ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ముఖ్యమంత్రి (విజన్) చొరవ ప్రపంచంలోని మొదటగా కుప్పం నియోజకవర్గంలో టాటా గ్రూపు వారి సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ నెర్వ్ సెంటర్ పని తీరు గురించి ప్రజలకు వివరించిన రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ శాంతారాం, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,కడ అడ్వైజర్ కమిటీ మెంబర్ రామచంద్ర కమిటీ మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం పట్టణంలోని బి.ఆర్.డి ఆసుపత్రిలో

# ఉచిత మెగా వైద్య పరీక్ష శిబిరం



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 25:** కుప్పం పట్టణం మరియు ఇతర ప్రాంతాల ప్రజలఆరోగ్యం కోసం,పేద ప్రజలకునాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో బి.ఆర్.డి ఆసుపత్రి చైర్మన్ డా.సురేష్ బాబు, లయన్స్ అప్ కుప్పం వారియర్స్, బ్రెయిన్స్ హాస్పిటల్, అల్టియస్ హాస్పిటల్, బెంగళూరు వారిసౌజన్యంతో కుప్పం బి.ఆర్.డి ఆసుపత్రిలో 27న(ఆదివారం)రోజున ఉచితమెగాపరీక్ష శిబిరంను నిర్వహిస్తామని, ఈ శిబిరంలో గుండెజబ్బులు, గుండె మంట, ఆయాసం, అలసట, అధిక రక్త పోటు, గుండె నొప్పి మొదలైన లక్షణాలు నరములసమస్యలు, తలనొప్పి, ఫీట్స్, మూర్ఛ వ్యాధి,తల తిర గడం, జ్ఞాపక శక్తి కోల్పోవడం మొదలైన లక్షణాలు చెవి, ముక్కు,గొంతులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా చూడబడును. ఈ అవకాశాన్ని ప్రతిఒకరు వినియోగించుకోవాలనిలయన్స్ అప్ కుప్పం వారియర్స్, బి.ఆర్.డి ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డా.బి.ఆర్. సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.అంతేకాకుండా ఈ శిబిరం నందు ECG, 2D ECHO గుండె పరీక్షలు ఉచితంగా చేస్తామని తెలిపారు.

# అందరిలో చైతన్యం నింపేలా...

-మొదటిపేజీ తరువాయి

దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు:

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

# రేవంత్ అరాచకాల నుంచి తెలంగాణను రక్షించేది కేసీఆర్ ఒక్కరే

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26% శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు.

**ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో**

ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది



అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు.

**మంది పిల్లలను నా పిల్లలు అని చెప్పుకుంటున్నారు**

రేవంత్ రెడ్డి అపరిచితుడు సినిమాలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమే అని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

**ప్రభుత్వాన్ని నడిపే వారికే.. ఆదాయం తెచ్చే దమ్ము ఉంటుంది**

కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు.

**తెలంగాణను బాగుచేసుకోవాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాల్సిందే**

గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# ఆశావాహుల్లో నైరాశ్యం!

-మొదటిపేజీ తరువాయి

గతంలో గత ప్రభుత్వాలకు విజ్ఞప్తులు వచ్చినప్పటికీ చొరవ తీసుకోలేదు. దీంతో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడల్లా గెలిచినవారిపై ఓడినవారు కోర్టులకు వెళ్లడం పరిపాటిగా మారింది. అయితే ప్రజాప్రభుత్వంపై ఆశావాహులు ఆశలు పెట్టుకున్నారు. మార్పులు చేసి తమకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని భావిస్తున్నారు. కోర్టుకు వెళ్తున్న ఘటనలు జనాభా నియంత్రణలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1995 మే 30న పంచాయతీరాజ్ చట్టంలోని 21వ పేజీలో 3వ అంశంగా చేర్చారు. దీంతో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు కలిగినవారికి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని రద్దు చేశారు. అనర్హులుగా పేర్కొన్నారు. దీంతో చాలా మంది స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ వెనుకంజ వేస్తున్నారు. ఎవరైనా పోటీ చేసి విజేతలుగా నిలిచినా ఓటమిపాలైన వారు కోర్టుకు వెళ్తున్న ఘటనలు ఉన్నాయి. అవికూడా ప్రతిసారి ఎన్నికల సమయంలో నిత్యకృత్యమయ్యాయి. కోర్టులు కొన్ని సార్లు తీర్పును త్వరగా వెలువరిస్తే మళ్లీ వారు పై కోర్టులకు వెళ్తున్న సందర్భాలు ఉన్నాయి. వీటన్నింటికి చెక్ పెట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్ట సవరణను అసెంబ్లీ సమావేశాల్లో చేయడమేనని పలువురు పేర్కొంటున్నారు. అదే చట్టం చేసి 30 ఏళ్లుగడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సవరణ చేయలేదు. ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కు 1995 పంచాయతీరాజ్ చట్ట సవరణ చేయాలని విజ్ఞప్తులు వచ్చాయి. ఈ చట్టంతో పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లోనూ ఇద్దరుకంటే ఎక్కువ పిల్లలు ఉంటే అనర్హులు అని పేర్కొన్నారు. అయితే 2019లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ చట్ట సవరణ చేసి ఇద్దరు పిల్లలు అనే నిబంధనలు సడలించింది. దీంతో పోటీచేసేవారికి ఊరట లభించింది. కానీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేవారికి నిబంధనలు సడలించలేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు 1995 చట్టం చేసిన చంద్రబాబునాయుడుఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత సవరణ చేశారు. పోటీచేసేందుకు అవకాశం కల్పించారు. అదే డిమాండ్ తెలంగాణలో ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి సైతం ఈ అంశాన్ని పలు సందర్భాల్లో తీసుకొచ్చినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సైతం ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉన్నా స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పలువురు అభిప్రాయపడుతున్నారు. వారికో న్యాయం వీరికో న్యాయమా ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసేవారికి, నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేసే నేతలకు 1995చట్టంతో సంబంధం ఉండదు. వారికి ఎంత మంది పిల్లలు ఉన్నా అవకాశం కల్పిస్తారు. చట్టాలు సైతం చేస్తారు. కానీ గ్రామస్థాయిలో పోటీచేసే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అవకాశం కల్పించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. వారికి ఒకన్యాయం, కిందిస్థాయి వారికి మరోన్యాయమా అనేది సర్వత్రా చర్చజరుగుతుంది. ఈ సమావేశంలో 1995 పంచాయతీరాజ్ చట్టంకు సవరణలు చేసేలా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతు న్నారు. అయితే అంశాన్ని చర్చిస్తారా? లేకుంటే గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలనే అవలంభిస్తారా? చంద్రబాబు చేసిన 1995 చట్టంనే కొనసాగిస్తారా? అనేది చూడాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సవరణ చేస్తే బాగుంటుందని పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు. కేబినెట్ పైనే స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు సుముఖంగా ఉన్న ఆశావాహులు ఆశలు పెట్టుకున్నారు

## ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులు

తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా సీ హరికిరణ్, కరీంనగర్ ప్రత్యేక అధికారిగా సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ ప్రత్యేక అధికారిగా ఆర్ హన్మంతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారిగా డీ దివ్యను నియమించింది. మహబూబ్‌నగర్ ప్రత్యేక అధికారిగా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారిగా శశాంక, మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఏ శరత్, ఖమ్మం ప్రత్యేకాధికారిగా కే సురేంద్రన్, హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఇలంబర్తికి బాధ్యతలు అప్పగించింది.

## బీసీ సమాజాన్ని రేవంత్ అవమానించారు



**హైదరాబాద్:** ప్రధాని మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అవమా నించారని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. రాహుల్‌గాంధీ ఏంటని తాము అడిగితే ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో రామచంద్రరావు చిట్‌చాట్ నిర్వహించారు. కన్వర్టెడ్ బీసీ అనే కొత్త పదాన్ని రేవంత్‌రెడ్డి తీసుకొచ్చారని.. ఆయనకు గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలని వ్యాఖ్యానించారు. రాష్ట్ర భాజపా కమిటీలో 20 పోస్టులే ఉన్నాయని రామచంద్రరావు అన్నారు. 8 ఉపాధ్యక్షులు, 3 ప్రధాన కార్యదర్శులు, 7 కార్యదర్శులు, ఒక కోశాధికారి పోస్టు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అయినందున జంబో కమిటీ ఉంటుందన్నారు. గత ఐదేళ్లుగా తనకు పార్టీ పదవి లేదని.. ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడిని అయ్యానన్నారు. నాయకులు గ్రామాల్లోకి వెళ్లి పనిచేయాలని రామచంద్రరావు సూచించారు.

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?



ఇంటర్నెట్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. 'చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండి' అని డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల.

## కాంగ్రెస్‌ది పనికి రాని సర్వే.. రేవంత్‌వి పిల్లి మొగ్గలు

-మొదటిపేజీ తరువాయి

ముస్లింలకు పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్లలో పది శాతం ముస్లింలకు ఇవ్వడం వల్ల నిజమైన బీసీలకు నష్టం జరుగుతుంది. 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ జనగణన చేయలేదు. కాంగ్రెస్ పనికిరాని సర్వే చేసింది. బీసీలలో ముస్లింలను కలిపేలా కేంద్రం కుల గణన ఉండదు. బీసీలకు న్యాయం చేసేలా కుల గణన ఉంటుంది. కాంగ్రెస్ ఏనాడు బీసీ సీఎం, బీసీని ప్రధానిని చేయలేదు. బీసీని ప్రధానిని చేసిన చరిత్ర బీజేపీది. మోదీ కన్వర్టెడ్ బీసీ ఎలా అవుతారు?. కాంగ్రెస్ హయంలోనే మండల కమిషన్ ద్వారా మోదీ కులాన్ని బీసీల్లో చేర్చాలి. బీసీల్లో చేర్చినపుడు కనీసం మోదీ ఎమ్మెల్యే కూడా కాదు. రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నాడు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక కులాలు బీసీల్లో కలిశాయి. లంబాడాలను కూడా కన్వర్టెడ్ ఎస్టీ అంటారా?. తెలంగాణలో ఎన్నికలొస్తే కాంగ్రెస్ ఓటమి ఖాయం. కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా వారి ఓటమి ఖాయం. రాహుల్ గాంధీది ఏ సామాజిక వర్గమో చెప్పాలి. ఎన్నికైన ప్రధాని మోదీపై అవాకులూ చెవాకులూ పేలడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. 42శాతం రిజర్వేషన్లు బీసీలకు మాత్రమే ఇవ్వాలి. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టేందుకు మాకు అభ్యంతరం లేదు కానీ చట్టానికి లోబడి ఉండాలి. మేము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు పూర్తిగా రద్దు చేస్తాం. మెట్రో విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తాను. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పిల్లి మొగ్గలు వేస్తున్నారు' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

## రేవంత్ క్లియర్ కట్ పిక్చర్...

**హైదరాబాద్ :** మిగతా పార్టీల సంగతి ఎలా ఉన్నా.. కాంగ్రెస్ పార్టీలో పొలిటికల్ ఈక్వేషన్స్ చాలా సులభంగా మారిపోతుంటాయి. అప్పటిదాకా పార్టీ జెండా మోసిన వాళ్లు.. పార్టీ గద్దె కట్టినవాళ్లు.. కేసులు ఎదుర్కొన్న వాళ్ళు పక్కకు వెళ్లి పోతారు. మధ్యలో వచ్చినవాళ్లు.. లాబీయింగ్ చేసినవాళ్లు.. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళు ళ ఒక్కసారిగా మందు వరుసలోకి వస్తారు. ఇదేదో మేము చేస్తున్న ఆరోపణ కాదు. ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని.. ఆ పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులు అంటున్న మాట. సరే ఇప్పుడు రాజకీయాలు అనేవి పూర్తిగా డబ్బుమయం అయిపోయాయి. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళ్లకే పీఠాలు దక్కుతున్నాయి. కాంగ్రెస్ మాత్రమే కాదు, అన్ని పార్టీలలో పరిస్థితి దాదాపు ఇలానే ఉంది. ఇక ప్రాంతీయ పార్టీలో అయితే ఆ లెక్కలు వేరే విధంగా ఉంటాయితెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. రేవంత్ ముఖ్యమంత్రి అ కొనసాగుతున్నారు. అధిష్టానం పెట్టిన అనేక శల్య పరీక్షలు దాటుకుని ఆయన ఇక్కడదాకా వచ్చారు. ఇప్పుడిప్పుడే పరిపాలన మీద తన పట్టును నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో కొన్ని వైఫల్యాలు ఉండవచ్చు.. కొన్ని సానుకూలతలు ఉండవచ్చు. కాకపోతే మీడియా కావాల్సింది వైఫల్యాలు మాత్రమే. ఎందుకంటే మీడియా అనేది పాజిటివిటీకి దూరంగా ఉంటుంది. మీడియా లక్షణం కూడా అదే.. ఇక ప్రస్తుతం రేవంత్ ఢిల్లీలో ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీ వెళ్లడం ఇది 49వ సారి. ఆయన ఒక ముఖ్యమంత్రి కాబట్టి.. కేంద్రంతో సంప్రదింపులు ఉంటాయి కాబట్టి వెళ్తున్నారు. అందులో తప్పు పట్టడానికి లేదు. తప్పు అని చెప్పడానికి లేదు. ఆయనేం గులాబీ దళపతి కాదు కదా.. పైగా తను డెమొక్రటిక్ అని చెబుతున్నాడు కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రికి అది తప్పదు.ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి రేవంత్ కాంగ్రెస్ పెద్దలను కలుస్తున్నప్పటికీ.. ఎందుకో రాహుల్ ఈ మధ్య రేవంత్ మీద అలక పూనినట్టు కనిపిస్తున్నాడు. ఎలాగూ గులాబీ పార్టీ మీడియా.. ఆ పార్టీ నాయకులు ఈ వ్యవహారాన్ని నెగిటివ్ గానే చూస్తారు. అవకాశం దొరికింది కాబట్టి ఇంకా పెట్రోల్ పోస్తారు. ఆ మంటల్లో రాజకీయాలను చేస్తుంటారు. పైగా అధికారం పోయిన తర్వాత గులాబీ పార్టీ అత్యంత ప్రజాస్వామిక లక్షణాలను పుణికి పుచ్చుకుంటున్నది. అందువల్లే తెలంగాణ ముఖ్యమంత్రి తీరు నియంతలాగా ఉందని చెబుతోంది.. పాపం అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి ఎలా పరిపాలించిందో తెలంగాణ ప్రజలకు తెలియదా. అందు గురించే కదా పార్లమెంట్ ఎన్నికల్లో 0 ఫలితాలు ఇచ్చింది. అయినా కూడా భారత రాష్ట్ర సమితి గొప్పలు చెప్పుకుంటుంది. త మీద తెలంగాణ మొత్తాన్ని బాగు చేసినట్టు డాంబికాలు పలుకుతోంది. ఇక హస్తినలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రికి చాలా కాలం తర్వాత రాహుల్ మోక్షం కల్పించారు. ఒక సీట్లో తను కూర్చుని.. మరో సీట్లో మల్లికార్జున కార్గే.. ఇంకో సీట్లో రేవంత్.. ఎదురుగా ఉన్న సీట్లో భట్టి కూర్చున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాలపై చర్చించారు..

## ఎస్సీ ఎస్టీలను సంపూర్ణ భద్రత కల్పించాలి ఎమ్మెల్యే



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 25:** కంచరపాలెంలో ఎస్టీలు నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలి. అన్నీ మండల కేంద్రాల్లో అంబేద్కర్ భవనాలకు స్థలం కేటాయించాలి. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో బడులు మూత నిలిపి వేయాలి. టీపీ కోట రోడ్డు నిర్మాణం తక్షణం చేపట్టాలి.జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం సంపూర్ణ భద్రత కల్పించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ వరదయ్యపాలెం మండలం కంచరపాలెంలో ఎస్టీలు నిర్మించుకున్న ఇళ్లకు ప్రభుత్వం (రెవిన్యూ శాఖ) ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని కోరారు.ఇప్పటికే తన విజ్ఞప్తి మేరకు సత్యవేడు, కెవిబి పురం మండలాల్లో అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించిందని, మిగిలిన మండలకేంద్రాలలో కూడా అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.అలాగే ప్రస్తుతం రేషనలై జేషన్ పేరిట ప్రభుత్వం చేపడుతున్న పాఠశాలల మూత కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కాల నీల నుండి సుదూరంగా వెళ్ళే పరిస్థితి ఉన్న కాలనీలలో బడులు మూత చేపట్టవద్దని, ఈ సమస్యను రాష్ట్ర మంత్రి శ్నారాలోకేష్ దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఇందుకు డీఈఓ మాట్లాడుతూ ఇలాంటి పాఠశాలను ఇప్పటికే గుర్తించి జాబితాను రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. ఇక నాగలాపురం – చిన్న పాండూరు రోడ్డు (టీ పీ కోట) రోడ్డు నిర్మాణం పై ముఖ్యమంత్రి శ్నారా చంద్ర బాబు నాయుడు కి,జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ సత్య ప్రసాద్ కి విన్నవించానని, వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టర్ ను కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వెంకటేశ్వర్లు టీ పీకోట రోడ్డు నిర్మాణ పనులను టేకప్ చేయాలని అక్కడే ఉన్నడ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్‌కు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుతోపాటు సూలూరుపేట ఎమ్మెల్యే విజయ శ్రీ, ఎమ్మెల్సీ కళ్యాణ్, జిల్లా రెవిన్యూ, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఎంజిఎం క్రీడా మైదానంలో

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.



**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 25:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో స్థానిక ఎంజిఎం క్రీడా మైదానంలో ఎం. హెచ్ జబిఉల్లా ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్‌ను మునిసిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ ఆడటంలో జయాపజయాలు సాధారణమైన విషయమని, క్రికెట్ గేమ్ స్పిరిట్‌తో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, ఆన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పిఏ చంద్రశేఖర్ మంచివాడు. : ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**గంగాధర నెల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 25బీ** ప్రభుత్వ పిఏ చంద్రశేఖర్ మంచివాడు. పి ఎ చంద్రశేఖర్ ఎక్కడైనా అవినీతి చేశాడని సాక్షాలతో నిరూపించండి, కచ్చితంగా అత నిపై చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. శుక్రవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద నైటీ ఎమ్మెల్యే బ్యాచ్ స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్..ఇక్కడ శ్రీరంగం నీతులు చెప్పి గుమ్మడి గుడిసె పనులు చేసే వ్యక్తి ఎవరో అందరికీ తెలుసు..కలెక్టర్ కార్యాలయం వద్ద అందరిని రెచ్చగొట్టి మీడియం ముందర అసత్యఆరోపణలు చేయిస్తున్న వ్యక్తికారులో కూర్చొని కహానీలు మాట్లా డుతున్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు.గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో తగ్గేదెలా.... కొంతమంది కోవట్లు పగలు టిడిపి రాత్రి వైసిపి వారితో 90 ఎమ్ ఎల్ బ్యాచ్ గుర్తిం చి వారిని పక్కనపెట్టడంతో వారుజీర్ణించు కోలేక ఎమ్మెల్యేని ఇబ్బంది,పెట్టాలని ఉద్దే శంతోఇలా చేస్తున్నారు.మీ ఆటలు ఇక్కడ ఎక్కడ సాగవుఎమ్మెల్యే పిఏ గా నా దగ్గర వచ్చి 8 నెలలు అవుతున్నది సుమారు 2000 మందికి పైగా లెటర్ ల ద్వారా పరిష్కారం అయింది. ఎక్కడ గాని ప్రజలు నాయకులు, కార్యకర్తలు పి.ఏ చంద్రశేఖర్ అవినీతికి పాల్పడినట్లు ఎవరు చెప్పలేదు ఈ కోవట్ నాయకులే ఇలా ఆరోపణలు చేస్తున్నారు. ఇలా పార్టీలో ఉంటూ పార్టీని డ్యామేజ్ చేసే



విధంగా చేస్తే వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకునే దానికి నేను సిద్ధంగా ఉన్నా గతంలో మాజీ ఎమ్మెల్యే గాంధీ మాజీ మంత్రివర్యులు గుమ్మడి కుతూహలమ్మ నో ఏ విధంగా ఇబ్బంది పెట్టారో నియోజకవర్గ ప్రజలకు కాదు ఇది రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ తెలిసిందే..

ఇక్కడ నా దగ్గర అలాంటి ఆటలు సాగవు నేను ఎప్పుడు నిజాయితీగానే ఉంటా ప్రజల పేదల అభివృద్ధిని కోరుకుంటా నిజాయితీగా పార్టీలో ఉండిపార్టీ అభివృ ద్ధి కోసంపని చేస్తే మంచిది.నేను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉంటాను నాతోపాటు పి ఎ చంద్రశేఖర్ పీఏ గా ఉంటారు.అలాగే హరీష్ యాదవ్ ఏ కార్యక్రమం చెప్పినా సకాలంలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాత్రి పగలు కష్టపడతాడు..నా పుట్టిన రోజు వేడుకల్లో సుమారు 500 నుంచి 1000 బ్యానర్లు కట్అవుట్లు ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలను విజయవంతం చేశాడు అలాగే నెల్లెపల్లి పంచాయతీలో ఇద్దరు మంత్రులు ఎంపీ ఎమ్మెల్యేలు బ్యానర్లతోపాటు వివిధ రకాల పండ్లు మాల గజమాలతో ఘనంగా స్వాగతం పలికి సక్సెస్ గా నడిపించిన వ్యక్తి హరీష్ యాదవ్...నేను నియోజకవర్గాన్ని అభి వృద్ధి పరచడానికే వచ్చా అవినీతికి రాలే దు...గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ గా ఏర్పాటు చేస్తా. అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు.

### ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి చేతుల మీదుగా

## అట్టహాసంగా ప్రారంభోత్సవాలు – భూమి పూజలు.

**హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 25:** శ్రీసత్యసాయిజిల్లా హిందూపురం నియోజకవర్గంలో హిందూపురం ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి శుక్రవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం – భూమి పూజలు చేపట్టారు. శుక్ర వారం మండల పరిధిలోని గోళ్ళాపురం పారిశ్రామికవాడలో రూ.3 కోట్లతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. లేపాక్షి నవోదయ పాఠశాలలో హెరిటేజ్ కంపెనీ సియస్ఆర్ నిధుల క్రింద రూ.8 లక్షలతో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ గీజర్స్‌ను ప్రారంభించారు. యన్ ఆర్ఈజీయస్ నిధులు కింద రూ.1 కోటి.లతో దేమకేతేపల్లి నుండి తమ్మినాయనపల్లి వరకు నిర్మించే సిసి రహదారి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇక యన్ఆర్ఈజీయస్ నిధులతో రూ.3 కోట్లతో బిస లమనేపల్లి నుండి ఓబుళాపురం వరకు నూతనంగా నిర్మించిన బిటి రహదారిని వెంకటాపురం గ్రామంలో ప్రారంభించారు. ఇక సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో రూరల్ మండలం వివర్స్ కాలనీలోను, మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిది తొమ్మిది వార్డుల్లో ఆమెపాల్గొని ఇంటిం టికి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహిళలతో ఆమె మాట్లాడారు. అందరూ బాగున్నారా ? ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయా ? తల్లికి వందనం, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గోళ్ళపురం విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. అందరికీ స్థానికముగా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. మహి



ళలకు ఆగస్టు 15 నుండి ఉచిత సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుం దని, మహిళలకు ఆ రోజు నుంచి పూర్తి స్వతంత్రం లభించినట్లు అవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ అభి వృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సాహాయ కులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరన్న, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, రాము, చక్కెరప్ప, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ,మాజీ జెడ్పిటిసి రామాంజనమ్మ, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఆర్.చెన్నమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీదేవి, పొదుపు సంఘాల అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, అంగన్వాడి కార్యదర్శి వెంకటలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ ఖాతాదారులకు అలర్ట్ రాత్రి నుంచి సేవలు నిలిపివేత..




ఈ అంతరాయం సమయంలో మీ అన్ని లావాదేవీలకు వాలెట్‌ని ఉపయోగించమని బ్యాంకు సిఫార్సు చేస్తోంది. తమ సేవలను మరింతగా మెరుగుపరచడానికి సర్వర్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. బ్యాంక్ ఖాతాదారులకు ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. బ్యాంకింగ్ సేవల్లో అంతరాయం ఏర్పడనున్నట్లు వెల్లడించింది. జూలై 24వ తేదీన రాత్రి 10 గంటల నుంచి 25వ తేదీ తెల్లవారు జాము గంటల వరకు 6 గంటల పాటు బ్యాంకుకు సంబంధించిన సేవల్లో అంతరా యం ఏర్పడనున్నట్లు బ్యాంకు సూచించింది. కస్టమర్లు కొన్ని గంటల పాటు లావాదేవీలలో సమస్యలను ఎదుర్కొంటారు. సిస్టమ్ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు యాప్‌లోని సేవలను అంతరాయం ఏర్పడనుంది. అలాగే ఈ అంతరాయం సమయంలో మీ అన్ని లావాదేవీలకు ఝుఘ్ఝుజూజూ వాలెట్‌ని ఉపయోగించమని బ్యాంకు సిఫార్సు చేస్తోంది. తమ సేవలను మరింతగా మెరుగుపరచడానికి సర్వర్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. ఈ విషయం బ్యాంకు తన వినియోగదారులకు మెయిల్ కూడా పంపినట్లు తెలిపింది. సేవలను మరింతగా మెరుగు పర్చేందుకు వినియోగదారులు సహకరించాలని బ్యాంకు కోరింది.

# స్పోర్ట్స్

## టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు బాదిన టీమిండియా టాప్ క్రికెటర్లు వీరే!

ఇది టీ20ల జమానా.. కో...డితే బంతి బౌండరీ దాటాల్సిందే.. పొట్టి ఫార్మాట్లో ఫోర్లు, సిక్సర్లు సులువుగానే కొట్టేయవచ్చు. కానీ టెస్టుల్లో సిక్స్ బాదడం అరుదుగా కనిపిస్తూ ఉంటుంది. సంప్రదాయ ఫార్మాట్లో ఆచితూచి ఆడకపోతే భారీ మూల్యమే చెల్లించాల్సి వస్తుంది. మంచి నైపుణ్యం ఉన్న ఆటగాళ్లు కూడా మాత్రమే సరిగ్గా షాట్‌ను కనెక్ట్ చేసి టెస్టుల్లో సిక్స్‌లు బాదగలరు. అప్పట్లో ఆడం గిల్‌క్రిస్ట్, వీరేందర్ సెహ్వాగ్, బ్రెండన్ మెకల్లమ్, క్రిస్ గేల్ అలవోకగా సిక్సర్లు కొడితే.. తర్వాత రోహిత్ శర్మ మహేంద్ర సింగ్ ధోని కూడా తమదైన షాట్లతో అలరించారు.

కాలానికి అనుగుణంగా పిచ్‌లు ఫ్లాట్‌గా మారుతున్న వేళ ప్రస్తుతం డిఫెన్స్ షాట్లకు బదులు దూకుడుగా బౌలర్లపై విరుచుకుపడే బ్యాటర్ల సంఖ్య పెరుగుతోంది. టెస్టు క్రికెట్‌లో ప్రస్తుతం టీమిండియా యువ తరంగాలు రిషభ్ పంత్, యశస్వి జైస్వాల్ విధ్వంసకర షాట్లతో వీరూ, రోహిత్, ధోనిల సిక్సర్ల వారసత్వాన్ని కొనసాగిస్తుండగా.. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా వీరికి పోటీనిస్తున్నాడు.



### సెహ్వాగ్ రికార్డు సమం చేసిన పంత్

అయితే, ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు సందర్భంగా సిక్సర్ల రికార్డులో పంత్ సెహ్వాగ్‌ను సమం చేశాడు. టెస్టుల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. కాగా టెండుల్కర్–ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా భారత్– ఇంగ్లండ్ ప్రస్తుతం ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడుతున్న విషయం తెలిసిందే. తొలి టెస్టులో ఇంగ్లండ్.. రెండో టెస్టులో భారత్ గెలిచాయి. ఇక కీలకమైన మూడో టెస్టులో ఆఖరి వరకు పోరాడినా టీమిండియాకు ఓటమే ఎదురైంది. దీంతో ప్రస్తుతం ఇంగ్లండ్ 2–1తో ఆధిక్యంలో ఉంది. ఈ క్రమంలో మాంచెస్టర్ వేదికగా బుధవారం మొదలైన నాలుగో టెస్టులో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులు చేసింది.

### గాయం వేధిస్తున్నా

అయితే, తొలి రోజు ఆటలో గాయపడిన పంత్ 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగి.. రెండో రోజైన గురువారం తిరిగి వచ్చి మరో 17 పరుగులు సాధించాడు. టీమిండియా మెరుగైన స్కోరు చేయడంలో పంత్ అర్ధ శతకం కూడా కీలకం. మొత్తంగా 75 బంతులు ఎదుర్కొన్న పంత్.. 54 పరుగులు సాధించాడు. ఇందులో మూడు ఫోర్లు, రెండు సిక్స్‌లు ఉన్నాయి. జోఫ్రా ఆర్చర్‌లో బాదిన సిక్సర్‌తో పంత్ సెహ్వాగ్ రికార్డును సమం చేయడం విశేషం. అయితే మ్యాచ్‌ల పరంగా చూస్తే సెహ్వాగ్ కంటే పంత్ ముందే ఈ మైలురాయిని చేరుకున్నాడు.

## అన్‌స్టాపబుల్ రూట్..

## వెటరన్ ఆల్‌రౌండర్ రికార్డు కనుమరుగు..!

ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్టు బ్యాటర్లలో ఒకడైన జో రూట్ రికార్డుల పర్వాన్ని లిఖిస్తున్నాడు. ఇంగ్లండ్ తరఫున అత్యధిక శతకాల వీరుడిగా చరిత్ర సృష్టించిన ఈ స్టార్ ప్లేయర్ మరో మైలురాయిని అధిగమించాడు. స్వదేశంలో భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్న రూట్.. జాక్వెస్ కలిస్‌ను దాటేశాడు. మాంచెస్టర్ టెస్టులో మూడో రోజు 32 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతడీ ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికా వెటరన్ 13,289 రన్స్‌తో మూడో స్థానంలో ఉండగా.. రూట్ అతడిని అధిగమించాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ మాజీ సారథి టాప్ –3లో కొనసాగుతున్నాడు. అతడి కంటే ముందు సచిన్ టెండూల్కర్(15,921), రికీ పాంటింగ్(13,378)లు ఉన్నారంతే. రూట్ ఇదే తీరుగా చెలరేగితే పాంటింగ్‌ను దాటేసి టాప్ 2గా నిలవడం ఖాయం. తొలిసారి నిర్వహిస్తున్న అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో రూట్ శతకాలతో రెచ్చిపోయాడు. లార్డ్స్ మైదానంలో భారత్‌పై సూపర్ సెంచరీతో జట్టును ఆదుకున్న రూట్ కెరియర్లో 37వ సారి మూడంకెల స్కోర్ అందుకున్నాడు. తనకు అచ్చొచ్చిన వేదికపై మరెవరికీ సాధ్యం కాని రికార్డును పట్టేశాడు రూట్. ఇక టీమిండియాపై అత్యధిక పర్యాయాలు వంద కొట్టిన రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడీ ఇంగ్లండ్ మాజీ సారథి. లార్డ్స్‌లో కీలక ఇన్నింగ్స్‌తో శతకం బాది జట్టును పటిష్ట స్థితిలో నిలిపిన రూట్ ఒకే మైదానంలో అత్యధిక సెంచరీల వీరుల క్లబ్‌లో చేరాడు. అతడికి ఈ మైదానంలో ఇది ఎనిమిదో సెంచరీ కాగా.. శ్రీలంక వెటరన్ మహేల జయవర్దనే కొలంబో మైదానంలో ఏకంగా 11 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.



## టీమిండియా మాజీ కోచ్‌నే నమ్ముకున్న వారియర్స్.. టైటిల్ కల నెరవేరుస్తాడా..?



భారత పురుషుల జట్టు మాజీ సహాయక కోచ్ అభిషేక్ నాయర్ మళ్లీ బిజీ అయ్యాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ మూడో టైటిల్ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయర్.. ఈసారి అమ్మాయిలకు శిక్షణ ఇవ్వనున్నాడు. మహిళల ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీ యూపీ వారియర్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నాయర్ నియమితులయ్యాడు. ఆ జట్టుకు మూడు సీజన్లు కోచింగ్ ఇచ్చిన జాన్ లెవిస్ స్థానంలో నాయర్‌ను తీసుకున్నట్టు శుక్రవారం యూపీ యాజమాన్యం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఐపీఎల్‌లో కోల్‌కతాకు ఆపై భారత జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా సేవలందించిన నాయర్ తమ జట్టు టైటిల్ కలను సాకారం చేస్తాడని యూపీ యాజమాన్యం నమ్ముతోంది. 'యూపీ వారియర్స్‌తో రెండేళ్ల క్రితం పని చేశాను. బెంగళూరు ఆ జట్టు ప్లేయర్లకు మెలకువలు చెప్పాను. కానీ, ఈసారి హెడ్‌కోచ్‌గా పెద్ద బాధ్యత అప్పగించారు. మహిళల క్రికెట్ అభివృద్ధికి డబ్ల్యూపీఎల్ చక్కని వేదిక. నాలుగో సీజన్‌లో యూపీ స్క్వాడ్ ప్రతిభావంతులతో నిండేలా చూస్తాను. ఇప్పటికే ఆ జట్టు పటిష్టంగానే ఉంది' అని నాయర్ వెల్లడించాడు. నిరుడు గౌతం గంభీర్ బృందంలో ఒకడిగా టీమిండియాకు అసిస్టెంట్ కోచ్‌గా ఎంపికైన నాయర్‌పై అనుకోకుండా వేటు పడింది. దాంతో.. అతడిని కోల్‌కతా రా రామ్మంటూ ఆహ్వానించింది. అయితే.. 18వ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా తీవ్రంగా నిరాశపరిచిన విషయం తెలిసిందే.

### తొమ్మిదింట మాత్రమే..

మహిళల ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ నుంచి బరిలోకి దిగుతున్న ఐదు జట్లలో యూపీ వారియర్స్ ఒకటి. ఆరంభ ఎడిషన్‌లో కోచ్ జాన్ లెవిస్ మార్గనిర్దేశనంలో యూపీ ప్లే ఆఫ్స్ వరకూ వెళ్లింది. అయితే.. నాకౌట్ పోరు ముంబై ఇండియన్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. నిరుడు జరిగిన టోర్నీలో యూపీ మూడు విక్టరీలతో నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తంగా డబ్ల్యూపీఎల్‌లో ఆ జట్టు 25 మ్యాచుల్లో తొమ్మిదింట మాత్రమే గెలుపొందింది. ఈసారి మాత్రం ఛాంపియన్‌గా నిలిచేందుకు యూపీ పక్కాగా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే టాలెంట్ స్కౌట్‌గా, వ్యూహకర్తగా అనుభవమున్న అభిషేక్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది యూపీ మేనేజ్‌మెంట్.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143